

భువనగిరి నుంచి ఎన్నికల సామాగ్రితో పోలింగ్ స్టేషన్‌కు వెళ్తున్న సిబ్బంది

### పోలింగ్ స్టేషన్లకు తరలిన సామగ్రి..

భువనగిరిని ఆరోరా కాలేజీలో, ఆలేరులోని ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి కలెక్టర్, అబ్జర్వర్, ఆర్వోలు ఎన్నికల సిబ్బందికి నిర్వహణకు సంబంధించి ప్రత్యేకంగా సూచనలు చేశారు. మధ్యాహ్నం వరకు సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. సాయంత్రం వరకు అన్ని స్టేషన్లకు ఆర్టీసీ బస్సుల్లో పోలీసులు బందోబస్తు నడుమ సామగ్రిని తరలించారు. సిబ్బంది రాత్రి అక్కడే బస చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, అదనపు ప్రిసైడింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్, మరో ముగ్గురు సిబ్బంది పని చేయనున్నారు. మొత్తంగా ఎన్నికల్లో, ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉంచారు.

### వెబ్ కాస్టింగ్ జీపీఎస్..

నియోజకవర్గాల్లో పోలింగ్ తీరును వెబ్ కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. ఇందుకోసం కేంద్రాల్లో సీసీ కెమెరాలను అమర్చారు. భువనగిరిలో 165 పోలింగ్ స్టేషన్లు, ఆలేరులో 194 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. దీన్ని కలెక్టర్ కార్యాలయం నుంచి మానిటర్ చేయనున్నారు. అక్కడి నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారి, అక్కడ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షించనున్నది. ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోకున్నారు. ఇక ఈవీఎంలు, వీవీప్యాట్లు తరలించే వాహనాలతోపాటు సెక్టార్ ఆఫీసర్లు, పోల్ పార్టీల ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు జీపీఎస్‌లను ఏర్పాటు చేశారు.

# నేడే పోలింగ్

## అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు ఓటింగ్
- రెండు నియోజకవర్గాల్లో 566 పోలింగ్ బూత్‌లు
- ఎన్నికల బరిలో 40మంది అభ్యర్థులు
- ఓటు వినియోగించుకోనున్న 2,41,855 మంది
- పోలింగ్ స్టేషన్లకు తరలిన సిబ్బంది, సామగ్రి
- ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి
- పటిష్ట పోలీసు బందోబస్తు
- భువనగిరిలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచనున్న ఈవీఎంలు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : ఎన్నికలు చివరి అంకానికి చేరుకున్నాయి. గురువారం ఓట్లు పండుగ జరుగనుంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించారు. భువనగిరి, ఆలేరు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి బుధవారం ఎన్నికల సిబ్బంది సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

### బీఆర్ఎస్‌కే అనుకూలంగా సర్వేలు..

పోలింగ్ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలకు గుబులు పట్టుకుంది. ఎన్నికల్లో ఓడిపోతామనే భయం పుట్టుకుంది. సర్వేలన్నీ బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి.. ప్రజలంతా మూకుమ్మడిగా కారు గుర్తుకే గుద్దేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేస్తున్నారు. జిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో భారీ మెజార్టీ ఖాయమని తెలియజేస్తున్నాయి.

### ఉదయం 7 గంటల నుంచి..

జిల్లాలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో మొత్తం 4,50,207 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,24,326, మహిళలు 2,25,861 మంది ఉండగా, ఇతరులు 20మంది ఉన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 2,33,266 మంది ఓటర్లుండగా, పురుషులు–1,16,708, మహిళలు–1,16,539, ఇతరులు–19 ఉన్నారు. భువనగిరి నియోజకవర్గంలో 2,16,941 మంది ఓటర్లు ఉండగా పురుషులు–1,07,618, మహిళలు–1,09,322, ఇతరులు–1 ఉన్నారు. రెండు చోట్లా 47మంది బరిలో ఉన్నారు. భువనగిరిలో 19, ఆలేరులో 21మంది పోటీలో ఉన్నారు. మొత్తం 566 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. భువనగిరిలో 257 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 128 సమస్యాత్మక పీఎస్‌లను గుర్తించారు. ఇక ఆలేరులో 309 కేంద్రాలు ఉండగా, 166 సమస్యాత్మక స్టేషన్లను గుర్తించారు. ఇప్పటికే గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయ్యింది. ఆన్‌లైన్‌లో కూడా స్లిప్పులను డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. అంతకు ముందు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు.

| నియోజకవర్గాలు | 2 |
|---|---|
| మొత్తం ఓటర్లు | 4,50,207 |
| పురుష ఓటర్లు | 2,24,326 |
| మహిళా ఓటర్లు | 2,25,861 |
| ఇతరులు | 20 |
| బరిలోని అభ్యర్థులు | 47 |
| సమస్యాత్మక కేంద్రాలు | 294 |
| మైక్రోఅబ్జర్వర్లు | 170 |
| వెబ్‌కాస్టింగ్ కేంద్రాలు | 359 |
| పోలీస్ సిబ్బంది | 1400 |

### ఎన్నికల విధుల్లో 2,751మంది..

ఎన్నికల విధులకు సిబ్బందిని కేటాయించారు. భువనగిరికి 315 మంది పీఓలు, 315 ఏపీఓలు, 609 మంది ఓపీఎస్‌లను కేటాయించారు. ఆలేరుకు 387మంది పీఓలు, 378 మంది ఏపీఓలు, 756 మంది ఓపీఓలను నియమించారు. వీరే కాకుండా ఎంసీసీ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వేలైన్స్, వీడియో సర్వేలైన్స్, వీడియో వీవింగ్ బృందాలు నిరంతరం పనిచేస్తాయి. రెండు నియోజకవర్గాల్లో కలిపి 12 ఎంసీసీ టీంలు, ఏడు చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేలైన్స్ బృందాలు, నాలుగు వీడియో వీవింగ్ బృందాలు పనిచేస్తాయి.

### అన్ని రకాల వసతుల కల్పన...

పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఐదు మహిళలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లు, ఒక్కో చొప్పున దివ్యాంగులు, యువత నిర్వహించే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఓటరు గుర్తింపు కార్డులు, ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో షామియానలతో పాటు వృద్ధులు, దివ్యాంగులకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు. వీరిని తీసుకొచ్చేందుకు, తీసుకెళ్లేందుకు సిబ్బందిని నియమించారు. ఎక్కడైనా ఈవీఎంలలో సమస్య వస్తే వెంటనే సరిచేయడానికి ఇంజినీర్లు, అదనపు ఈవీఎంలను అందుబాటులో ఉంచారు. కేంద్రాల్లో లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేశారు. బయట మెడికల్ టీంలను అందుబాటులో ఉంచనున్నారు.

### స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంలు..

పోలింగ్ సాయంత్రం 5గంటల వరకు జరుగనుంది. అప్పటి వరకు లైన్‌లో ఉన్నోళ్లకు ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. పోలింగ్ ప్రక్రియ ముగిశాక ఈవీఎంలను సీజ్ చేస్తారు. అక్కడి నుంచి పోలీసు బందోబస్తు నడుమ భువనగిరికి తరలిస్తారు. అరోరా కాలేజీలోని స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఈవీఎంలను భద్రపరచనున్నారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూడంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేస్తారు. ఇక ఈ నెల 3న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

### అనుక్షణం అప్రమత్తత..

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఐదంచెల వ్యవస్థను ఏర్పాటు చేశారు. 1,400 మంది పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను అందుబాటులో ఉంచారు. జిల్లాలో నాలుగు ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అదేవిధంగా ఐదు ఆబ్కారీ శాఖ టీంలు పనిచేస్తున్నాయి.



భువనగిరిలో ఈవీఎం, వీవీప్యాడ్ల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే



భూదాన్‌పోచంపల్లిలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

### జిల్లాలోని ఓటర్లు...

| నియోజకవర్గం | పోలింగ్ స్టేషన్లు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| భువనగిరి | 257 | 1,07,618 | 1,09,322 | 1 | 2,16,941 |
| ఆలేరు | 309 | 1,16,708 | 1,16,539 | 19 | 2,33,266 |


**PUBLIC NOTICE**

Dated: 29-11-2023

The General Public are hereby informed that my client Smt. Mekala Indira W/o. Mekala Ramesh, Aged about 35 years, Occ:House Wife, R/o.H.No.5-37, Sai Nagar, Bhodhhan Pochampally Village and Mandal, Nalgonda District was in the custody of the original Link Document bearing Doc. No.7655/2015 dated 03-10-2015 registered in the office of SRO Bibi Nagar, Yadadri Bhongir District in respect of open Plot No.32, in Sy. No.466 admeasuring 208 Sq.yards, or equivalent to 173.91 Sq. meters situated at Ram Nagar, Bhodhan Pochampally Village and Mandal, Yadadri Bhongir District with the boundaries NORTH: Plot No.33, SOUTH: Plot No.31, EAST: 15 Feet Wide Road, WEST: 12 feet wide Road and on 20-10-2023 she lost the above link document while travelling in RTC Bus from Bhongir to Hyderabad, inspite of my possible efforts my client could not trace out the same.

If any person or person(s) who came across the custody of the above said mentioned link Document be pleased to hand-over to the undersigned or to my client.

**M/s. D. SRINIVAS RAO**
**G. NARSIMHA,** Advocates
H.No.1-1-245/1, Chikadpally,
Hyderabad-500020, T.S.
Ph.No.9182906211




భువనగిరి : ఈవీఎం, వీవీప్యాడ్ల డిస్ట్రిబ్యూషన్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ సీపీ తరుణ్‌జోషి, డీసీపీ రాజేశ్‌చంద్ర



వలిగొండ : సంగెంలో ఎన్నికల విధులకు హాజరైన సిబ్బంది



భువనగిరి నుంచి బస్సులో సామగ్రితో పోలింగ్ స్టేషన్‌కు వెళ్తున్న సిబ్బంది